# జనవాహిణి




ప్రచురణ :తెలంగాణ, | సంపుటి-08 | సంచిక :90 | శుక్రవారం 26 , జనవరి, 2024 | పేజీలు : 8 | వెల : 2/-


ఆర్థిక దివాళా నుంచి గట్టెక్కించే ప్రయత్నం మాది

అందుకోసం తాను మేస్త్రీ అవతారం ఎత్తుతా

జీతాలు ఇవ్వలేని దుస్థితికి తెలంగాణను తెచ్చారు

పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను బొందపెట్టాల్సిందే

కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి కృషి చేయాలి

కాంగ్రెస్ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో సిఎం రేవంత్

# విధ్వంసం చేసిన తెలంగాణ పునర్నిర్మాణం _మా లక్ష్యం



తెలంగాణను పునర్నిర్మించే క్రమంలో తాను మేస్త్రీనేనని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో ఆర్థక విధ్వంసం సృష్టించి, జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితికి గత పాలకులు తీసుకుని వచ్చారని మరోమారు ధ్వజమెత్తారు. ఈ క్రమంలో బిఆర్ఎస్‌ను బొందపెట్టాల్సిందేనని, కెసిఆర్ పీక పిసికే కార్యక్రమం కాంగ్రెస్ చేపట్టిందని స్పష్టం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెల్చుకుని రాహుల్‌ను ప్రధానిని చేయడమే మనముందున్న లక్ష్యమన్నారు. కార్యకర్తల శ్రమవల్లే తెలంగాణ లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.



## తెలంగాణలో పోలీస్ రాజ్యం

జీవన రెడ్డి ప్రోద్బలంతో కేసులు

మీడియా సమావేశంలో కవిత విమర్శలు

తెలంగాణలో కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఎంఎల్‌సి కవిత మండిపడ్డారు. జగిత్యాల సబ్‌జైలులో హబ్సిపూర్ సర్పంచ రాజేశ్వర్ రెడ్డిని ఎంఎల్‌సి కవిత పరామర్శించారు. మెట్‌పల్లి బిఆర్ఎస్ కార్యాలయంలో ఎంఎల్‌సి కవిత మీడియా సమావేశంలో మాట్లాడారు. బిఆర్ఎస్ నేతలపై అక్రమంగా కేసులు పెట్టి వేధిస్తోందని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ ఎంఎల్ఎ జీవన్ రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.

## గవర్నర్ కోటాలో రెండు ఎమ్మెల్సీలు

తెలంగాణలో గవర్నర్ కోటాలో ఇద్దరు ఎమ్మెల్సీలను తమిళిసై సౌందరరాజన్ ఎంపిక చేశారు. ప్రొఫెసర్ కోదండరామ్, మీర్ అమీర్ అలీఖాన్‌ల ఎంపికకు ఆమె ఆమోదం తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గవర్నర్ కోటా ఎమ్మెల్సీలకు సంబంధించి ప్రతిపాదనలు పంపింది. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన ప్రొఫెసర్ కోదండరామ్, సియాసత్ పత్రిక రెసిడెంట్ ఎడిటర్ జావెద్ అలీఖాన్ కుమారుడు మీర్ అమీర్ అలీఖాన్‌లను ఎమ్మెల్సీలుగా ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలకు గవర్నర్ ఆమోదం తెలిపారు. దీంతో ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, అమరుల్లా ఖాన్ పేర్లను గవర్నర్ ఆమోదించారు. వీరిద్దరినీ ఎమ్మెల్సీలుగా నియమిస్తూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. వీరి నియామకానికి గవర్నర్ ఆమోదం తెలుపగా.. గవర్నర్ కార్యాలయం గురువారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రవణ్, మరొకరి పేరును ప్రభుత్వం ప్రతిపాదించగా.. గవర్నర్ తిరస్కరించారు. దాంతో ఆ రెండు స్థానాలు అలాగే ఖాళీగా ఉన్నాయి.

## జాతీయ ఓటరు దినోత్సవంలో గవర్నర్ తమిళిసై

ఓటర్లపై ఒత్తిడి తెచ్చే వారిపై కఠిన చర్యలు

పాడి కౌశిక్ రెడ్డిపై చర్య తీసుకోవాల్సిందే



బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డి తీరుపై రాష్ట్ర గవర్నర్ తమిళి సై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓటర్లను ఉద్దేశించి పాడికౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఓటర్స్ డే సందర్భంగా గవర్నర్ ప్రస్తావించారు. ఓటు వెయ్యకపోతే కుటుంబంతో ఆత్మహత్య చేసుకుంటానన్న పాడి కౌశిక్ వ్యాఖ్యలపై మండిపడ్డ గవర్నర్.. అలాంటి వాళ్లపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించారు. నేషనల్ ఓటర్స్‌డే సందర్భంగా జేఎన్‌టీయూలో నిర్వహించిన సభలో గవర్నర్ మాట్లాడుతూ... ఓటు వేయకపోతే ఆత్మహత్య చేసుకుంటా అని ఓ అభ్యర్థి అన్నారని.. ఎలక్షన్ కమిషన్ అలాంటి వాళ్లపై చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్లను ఎవరూ ఒత్తిడి చేయవద్దన్నారు. ఓటుశాతం పెరగడానికి ప్రకటనలు ఒక్కటే ఉపయోగపడవు అనేది ఈసీ ఆలోచన అని చెప్పుకొచ్చారు. ఓట్ మోస్ట్ పవర్ ఫుల్ ఆయుధమని.. డెమొక్రసీ బతకాలి అంటే ఓటు వేయాలని స్పష్టం చేశారు. మంచి అభ్యర్థిని ఎన్నుకుంటే మంచి పాలన అందుతుందని... ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని గవర్నర్ కోరారు. ఓటు వేయడం అందరి హక్కు అని గవర్నర్ అన్నారు. స్టేట్ సెంట్రల్ ఎలక్షన్ కమిషన్‌కు మధ్య వారధిగా ఉండటం తన బాధ్యత అని చెప్పుకొచ్చారు. సాధారణ ఎన్నికలను విజయవంతంగా జరిపినందుకు శుభాకాంక్షలు తెలిపారు. తొలిసారి హోం ఓటింగ్ మంచి పరిణామమన్నారు. ఓటింగ్ రోజు సెలవు సరదా కోసం కాదని యువత గుర్తించుకోవాలన్నారు. ఓటు హక్కు వినియోగం అనేది యుద్ధంలో పాల్గొన్నట్లు అనుకోవాలని.. ఓటర్ మార్క్ ప్రౌడ్‌గా ఫీల్ అవ్వాలన్నారు. నేను నోటా ఓటుకు వ్యతిరేకం అని కూడా గవర్నర్ స్పష్టం చేశారు. బరిలో ఉన్న ఎవరో ఒకరిని యువత ఎన్నుకోవాలని గవర్నర్ తమిళి సై సూచించారు.

## బెంగాల్‌లోకి ప్రవేశించిన రాహుల్ యాత్ర



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కొనసాగిస్తున్న 'భారత్ జోడో న్యాయయాత్ర' గురువారం అస్సాం నుంచి పశ్చిమబెంగాల్‌లోకి ప్రవేశించింది. అయితే, చివరి నిమిషంలో కీలక మార్పు చోటుచేసుకుంది. ముందుగా ప్రతిపాదించినట్లు కాకుండా ఉత్తరాది జిల్లాల మీదుగా యాత్రను త్వరగా ముగించి బిహార్ రాష్ట్రంలోకి వెళ్లేలా మార్గాన్ని మార్చారు.

## సభ్యసమాజం అసహ్యించుకునేలా పోలీసులు వ్యవహరించారు

ఏబీవీపీ మహిళా నాయకురాలిని జుట్టుపట్టుకుని ఈడ్చుకుంటూ పోతారా?

ప్రజా సమస్యలపై పోరాడే వాళ్లపై ఇట్లాగే వ్యవహరించేది?

తక్షణమే న్యాయ విచారణ జరిపించాలి

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందే

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ డిమాండ్



## త్వరలోనే బిజెపి అభ్యర్థుల ఎంపిక

28న తెలంగాణకు అమిత్ షా



పార్లమెంట్ అభ్యర్థుల ఎంపిక పూర్తవుతుందని, వచ్చే వారంలోనే బీజేపీ అభ్యర్థుల ప్రకటన ఉండే అవకాశం ఉందని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తెలిపారు. 28న అమిత్ షా తెలంగాణలో పర్యటించనున్నారు. హైదరాబాద్ పార్లమెంట్‌పై బీజెపి సన్నాహాక సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మజ్లీస్ పార్టీని బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నాయంటూ కిషన్‌రెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిపై విచారణ చేయడంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి స్పష్టమైన అవగాహన లేదన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను దోపిడీ దొంగల పార్టీలుగా అభివర్ణించిన కిషన్‌రెడ్డి.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దోషులకు శిక్ష పడుతుందనే విశ్వాసం ప్రజలకు లేదన్నారు. బీఆర్ఎస్ అవినీతిని కాంగ్రెస్ బయటకు తీస్తుందని ఆశిస్తే అది భంగపడ్డట్లే అవుతుందని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బీజేపీ అగ్గిలాంటి పార్టీ. బీజేపీపై మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గరపెట్టుకోవాలని సూచిస్తున్నా. బీఆర్ఎస్-బీజేపీ ఒకటేనని, కాంగ్రెస్?బీజేపీ ఒక్కటేనని మాట్లాడే వాళ్లను చెప్పుతో కొట్టే రోజులు వస్తాయి. తాము ఏ పార్టీతో కలవాల్సిన అవసరం లేదు. హైదరాబాద్ పార్లమెంట్‌లో పోటీ చేయడం కోసం కాదు.. అసదుద్దీన్‌ను ఓడించడం కోసమే పనిచేయాలి. హైదరాబాద్‌లో ఉన్న ముస్లిం సోదరులు మజ్లీస్ పార్టీని ఓడించాలని చూస్తున్నారు. మజ్లీస్ పార్టీని వ్యతిరేకించే ప్రతిఒక్కరూ బీజేపీ వైపు రావాలి. లక్షమంది అసదుద్దీన్‌లు వచ్చినా... మోదీ మూడోసారి ప్రధాని కావడం ఖాయం' అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## డి .జె. ఎఫ్ తోనే జర్నలిస్టుల హక్కుల సాధన



(జనవాహిని హుస్నాబాద్ ప్రతినిధి టీ. రాజేందర్)

రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డి.జె.ఎఫ్) ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ఫిబ్రవరి 6 మంగళవారం (06.02.2024)నాడు జర్నలిస్టుల 4వ జాతీయ మహాసభ జరగనున్నది.డిజెఎఫ్ ఏర్పడిన తర్వాతనే చిన్న,పెద్ద అనే తారతమ్యం లేకుండా,అక్రిడేషన్ అనే వివక్షత లేకుండా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు గుర్తింపు దక్కినది. డిజెఎఫ్ ద్వారానే పిడిఎఫ్ పత్రికలు,డిజిటల్ మీడియా,యూట్యూబ్ న్యూస్ చానెళ్ల విషయంలో వివక్ష కనుమరుగైనది.క్షేత్రస్థాయిలో పనిచేసే పాత్రికేయులకు రక్షణగా డిజెఎఫ్ నిలబడినది.ఎక్కడ జర్నలిస్టుకు అన్యాయం జరిగినా డిజెఎఫ్ పక్షాన గట్టిగా గొంతెత్తాం.ఈ విషయాలన్నీ నేడు ఏర్పడిన ప్రభుత్వంలో ఉన్న మంత్రులు,శాసనసభ్యులకు బాగా తెలుసు మనం చేసిన పోరాటాలకు వారి నుంచి అనూహ్యమైన మద్దతు గతంలో అందిన మాట వాస్తవం.అందుకే ఈసారి అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలతోపాటు ఇతర సంక్షేమ ఫలాలు అందుతాయనే నమ్మకం గట్టిగా ఉన్నది.ప్రభుత్వ పెద్దల మద్దతుతో ఈ సారి జర్నలిస్టుల హక్కుల సాధనలో డిజెఎఫ్ మరిన్ని విజయాలను సాధిస్తుందనే విశ్వాసం పూర్తిగా ఉన్నది.నిజాయితీగా జర్నలిస్టుల హక్కుల సాధనలో ఇన్నాళ్ళూ డిజెఎఫ్ చేసిన పోరాటం గొప్పది.ఈ విషయంలో మీరంతా అందించిన మద్దతు అనిర్వచనీయం.ఇందుకు డిజెఎఫ్ పక్షాన ప్రతి సభ్యుడికి జేజేలు పలుకుతున్నాం.అయితే మనం సాధించాల్సిన గొప్ప పని మన ముందట ఉన్నది.అర్హులైన ప్రతీ జర్నలిస్టులకు ఎలాంటి వివక్షత లేకుండా డబుల్ బెడ్రూం ఇండ్లు సాధించాలనే లక్ష్యం మనది.ఫిబ్రవరి 6న జరగబోయే మహాసభ తర్వాత డిజెఎఫ్ మరింత బలోపేతం అయి రాష్ట్రంలోనే పెద్ద సంఘంగా రూపుదిద్దుకోవడం ఖాయం.అందుకే మిత్రులారా..ఈ గొప్ప పోరాటం ఏ ఒక్కరి ప్రయోజనం క?

## మండల ప్రజలకు రిపబ్లిక్ దేశుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు



జనవాహిని న్యూస్ (ప్రతినిధి) జనవరి 25

భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన రోజు 1947 ఆగస్టు 15 నాడు భారతదేశానికి ఇక్కడ ఉండే ప్రతి ఒక్కరికి మహిళలకు పురుషులు అనే భేదాలు లేకుండా కులమత బేధాలు లేకుండా అందరూ సమానమనే భావనతో రాజ్యాంగనీరచించడం జరిగింది ఇట్టి రాజ్యాంగం రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు రచించడానికి సమయం పట్టింది దీనిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించడం అనేది జరిగింది జనవరి 26 భారతదేశ మొత్తం రిపబ్లిక్ డే గా గుర్తించుకొని ఈరోజు మూడు రంగుల జెండాకు ప్రాధాన్యమిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ ప్రతి ఒక్క వ్యక్తి స్వేచ్ఛగా అందరూ సమానం అనే భావనతో ఇట్టి స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటాం ఇందులో కులమత బేధాలు మతసామరస్యాలు ఏవి కూడా పాటించకుండా ప్రతి ఒక్కరు వారి వారి సమయానుకూలంగా జెండా పండుగను ఒక పండుగ వాతావరణంలో చేసుకోవాలని మన పెద్దలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఆనాటి డాక్టర్ రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహిస్తూ ఇట్టి రాజ్యాంగాన్ని అమల్లోకి తెచ్చారు. ఇట్టి రాజ్యాంగాన్ని మనం ఎప్పుడు కాపాడుకోవాలని ధర్మం ప్రేమ బంధుత్వాలు అన్ని కలుపుకుంటే ఒక జెండా పండుగ అనుకోవాలని మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కెయం.నారాయణ తెలపడం జరిగింది జనవరి 26 స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు కూడాతెలిపారు.

## పుట్టుకతో మూగ, చెవిటి... అయినా సదరం సర్టిఫికెట్ ఇవ్వని అధికారులు



కామారెడ్డి జనవరి 25 జనవాహిణి దేవుడు ఇచ్చిన అవయవాల్లో ఏవైనా లోపం ఉంటే వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం అందజేసే సదరం సర్టిఫికెట్ ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్య ధోరణి వహిస్తున్నారు. సదరం సర్టిఫికెట్ కోసం అధికారుల చుట్టూ తిరిగినా ఎవరూ కనికరించడం లేదు. పుట్టుకతో మూగ, చెవిటి కావడంతో సదరం సర్టిఫికెట్ కోసం తిరిగినా అధికారులు పట్టించుకోవడంలేదని...కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని దౌల్తాపూర్ గ్రామానికి చెందిన హనుమండ్లు అనే వృద్ధుడు ఆవేదన వ్యక్తం చేశారు.

## భారత రాజ్యాంగ నిర్మాత

# డాక్టర్ బి.అర్.అంబేడ్కర్



(జనవాహిని హుస్నాబాద్ ప్రతినిధి టీ. రాజేందర్)

ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగంమన భారత రాజ్యాంగం ఈ రాజ్యాంగాన్ని రచించడానికి 2 సంవత్సరముల11నెలల 18 రోజులు పట్టింది.ఇంత గొప్ప రాజ్యాంగాన్ని రచించిన ప్రపంచ మేధావి మన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారు.భారతదేశంలో 18 సంవత్సరాలు నిండిన వయోజనులందరికీ వన్ మ్యాన్.వన్.ఓట్ వన్ వాల్యూ ను (ఒకే మనిషి, ఒకే ఓటు, ఒకే విలువ) ప్రాతిపదికన భారత రాజ్యాంగంలో ఓటు హక్కు కల్పించిన ఘనత, కీర్తి, ఖ్యాతి, చరిత్ర ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, భారత జాతి ముద్దుబిడ్డ డా . బి ఆర్.అంబేడ్కర్గారికే దక్కింది.గతంలో పేద వర్గాలకు, నిమ్న వర్గాలకు, సన్న వర్గాలకు, దళిత వర్గాలకు, అణగారిన వర్గాలకు,అట్టడుగు వర్గాలకు, బలహీన వర్గాలకు, బహుజన వర్గాలకు, మెజా రిటీ వర్గాలకు, మహాజన వర్గాలైన నూటికి 85 - 90 శాతం మందికి ఓటు హక్కు లేకుండా ఉండేదన్న విషయా న్ని ఇక్కడ మనం గుర్తించుకొని.. భవిష్యత్ తరాలకు తెలియజేయాలి. ఆ మహనీయుడు కల్పించిన ఓటు హక్కు వలననే ఈరోజు మనకు ఇంత గుర్తింపు, గౌరవం పొందు తున్నామన్న విషయాన్ని కూడా ఇక్కడ గమనించమనవి. ఇప్పటికైనా.. ఓటు విలువ తెలుసుకొని నడుచుకోవాలని ఈ సందర్భంగా నూటికి 90 శాతంమంది మన వర్గాల ప్రజలను కొరడమైనది.బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఈ దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికి స్త్రీలతో సహా ఓటు హక్కు ఉండాలి అని వాదించి పోరాడి ఓటు హక్కు కల్పించింది అంబేద్కర్ గారు మాత్రమే. ప్రస్తుతం ఉన్న కోట్లాదిమంది ప్రజలకు ఓటుహక్కు కలిపించిన మహనీయుడు అంబేద్కర్ గారు.

## మహమ్మదాబాద్ మండల ప్రజలకు 75 వ స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపిన మండల బిజెపి అధ్యక్షులు కురువ కృష్ణ

జనవాహిని న్యూస్ (ప్రతినిధి) జనవరి 25

మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల బిజెపి అధ్యక్షులు కురువ కృష్ణ మాట్లాడుతూ మహమ్మదాబాద్ మండల ప్రజలకు భారతదేశ ప్రజలకు జనవరి 26వజెండా పండుగ శుభాకాంక్షలు తెలిపారు అయితే ఇట్టి పండుగను మతసామరస్యాలకు అనుకూలంగా కాకుండా ప్రజాస్వామ్యం కాపాడుకునే విధంగా ఇట్టి స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు ముఖ్యంగా భారతదేశం యొక్క విలువలు ఇక్కడ ఉండే ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి ఇందుకోసం ప్రతి ఒక్కరు చదువుకోవాలని యువత ముందుకు రావాలని అంతేగాక మన రాజ్యాంగాన్ని కులమత బేధాలు లేకుండా అంటరానితనం ఉండకూడదనే ఉద్దేశంతో



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రాజ్యాంగాన్ని రచించడం జరిగింది. ప్రతి ఒక్క వ్యక్తి స్వేచ్ఛ ప్రజాస్వామ్యాన్ని కలిగి ఉండాలని అన్ని విధాల హక్కులు విధులు రాజ్యాంగంలో రచించబడిందని వీటికి అనుకూలంగా భారత దేశ పౌరులు ప్రతి ఒక్క రూ కూడా జీవించాలి మన దేశాన్ని కాపాడే దిశలో బిజెపి ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రతి కార్యక్రమం ప్రజలు స్వేచ్ఛగా ఉండాలని మన భారత ప్రధాని మోడీ అనేక కార్యక్రమాలు చేస్తున్నారు యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా స్త్రీల పట్ల గౌరవంతో ప్రేమతో అందరూ సమానం అనే ఉద్దేశంతో దేశాన్ని కాపాడుకుని బాధ్యతతో ప్రతి ఒక్కరు కంకణం కట్టుకొని పనిచేయాలని మహమ్మదాబాద్ మండల ప్రజలకు జనవరి 26 నా జరిగే 75 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# యువత ఓటు హక్కును ఉపయోగించుకోవాలి

### -బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి





సంగారెడ్డి జిల్లా జనవరి 25 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)-

బీసంగారెడ్డి పట్టణంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బీజేవైఎం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పవన్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోడీ చేపట్టిన నమో నవమాత దాత సమ్మేళన లో కార్యక్రమంలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో యువత రాజకీయాల్లోకి రావాలని తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలు దాటిన యువత మరియు విద్యార్థులు ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. యువత రాజకీయాలకు వచ్చినప్పుడే దేశం యొక్క కీర్తి ప్రతిష్ట పెంపొందించవచ్చు అని అన్నారు నరేంద్ర మోడీ చేసే అభివృద్ధిని సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు, వివిధ పదాధికారులు యువ మోర్చా నాయకులు, యువకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాన్ షాప్ పై టాస్క్ ఫోర్స్ దాడి

నిజామాబాద్ జనవరి 25 జనవాహిణి నిజామాబాద్ నగరంలోని ఓ పాన్ షాప్ పై ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు చేశారు. గురువారం నిజామాబాద్ డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ సీఐ విలాస్ ఆధ్వర్యంలో నగరంలోని గుర్బ బాది రోడ్ ఏరియాకి చెందిన కోరి కమల్ సింఘ్ పాన్ షాపులో తనిఖీ చేయగా 550 గ్రాముల ఎండు గంజాయి పట్టుబడింది. దానిని సీజ్ చేశారు. తదుపరి చర్యల నిమిత్తం కమల్ సింగ్ ను అరెస్ట్ చేసి ఎస్ హెచ్ ఓ నిజామాబాద్ లో అప్పజెప్పారు. ఈ దాడులలో ఎక్సైజ్ సీఐ విలాస్, ఎస్ఐ గంగాధర్ , సిబ్బంది సలీం, సాగర్ రావ్, గోపి, కార్తిక్, కిరణ్ కుమార్, నీలిరాజు పాల్గొన్నారు.



# చాబోలు గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తాం...ఎమ్మెల్యే, ఎంపీ.



**నంద్యాల ప్రతినిధి. జనవరి 25. జనవాహిణి న్యూస్.**

నంద్యాల మండలం చాబోలు గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకుకృషి చేస్తామని ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిలు పేర్కొన్నారు. గురువారం చాబోలు గ్రామంలో 30లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను ఎమ్మెల్యే, ఎంపీలు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే,ఎంపీ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని చాబోలు గ్రామాన్ని ఎంపీ దత్తత తీసుకొని అభివృద్ధి చేపట్టారని అన్నారు. ఎంపీ నిధులతో రోడ్లు వేయించడం జరిగిందని, నేడు 30లక్షలతో సీసీ రోడ్లు,డ్రైనేజ్ పనులను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. 45 లక్షల నిధులను మంజూరు చేయడం జరిగిందని,టెండర్లు ప్రక్రియ పూర్తి కాబడిందని,త్వరలో అభివృద్ధి పనులు చేపట్టనున్నామన్నారు. అలాగే గడపగడపకు మన ప్రభుత్వం నిధుల నుండి 20లక్షలు మంజూరు కాబడ్డాయని,ఆ నిధులతో అభివృద్ధి పనులు చేపటతామన్నారు. దాదాపు ఈ గ్రామంలో ఎంపీ నిధులు,రాష్ట్ర ప్రభుత్వం నుండి విడుదలైన నిధులతో 2కోట్ల రూపాయల మేర అభివృద్ధి చేపట్టామన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కేవలం సంక్షేమం పథకాలు అందించడం మాత్రమే కాదని,అభివృద్ధిని చేసి చూపెడుతున్నామన్నారు. అధికారం చేపట్టిన వెంటనే కోవిడ్ రావడం వల్ల రెండు సంవత్సరాలు అభివృద్ధి కార్యక్రమాలు కొంత మేర ఆలస్యంగా ప్రారంభమయ్యాయని, భవిషత్తులో చాబోలు గ్రామాన్ని మరింత అభివృద్ధి చేపడతామన్నారు. అభివృద్ధి,సంక్షేమం అందించిన వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తుపెట్టుకోవాలని,రానున్న ఎన్నికల్లో తమను ఆశీర్వదించాలని వారు ప్రజలను కోరారు. చాబోలు గ్రామ ప్రజల తరపున ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి,ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి కి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుగుణశ్రీ,ఎంపీటీసీ చిన్నయ్య,సర్పంచ్ కడియం మౌనిక తిమోతి,నగనందరెడ్డి,రాజగోపాల్ రెడ్డి,మదర్ సా,పాలమాబు, తిమోతి,బాల ఉషేని,వేణుగోపాల్ రెడ్డి,మధుగోపాల్ రెడ్డి,విశాల్ రెడ్డి, మహేష్,మరియు గ్రామ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# సత్వరమే కారుణ్య నియామకలు పూర్తిచెయ్యండి

**- మెడికల్ పూర్తి అయిన కారుణ్య నియామకలకు సత్వరమే అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇవ్వాలి**

**- ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్.**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవహిణి ప్రతినిధి**

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో ఏరియా జిఎం దుర్గం రామచందర్ కి వినతి పత్రం అందజేసిన అభ్యర్థులకు కారుణ్య నియామకాలకు సంబంధించి కార్పొరేట్ మెడికల్ బోర్డులో మెడికల్ ఇన్వాలీడేటెడ్ అయిన కార్మికుని వారసులకు ఉద్యోగం (మెడికల్ అన్ ఫిట్ అయిన ఉద్యోగి పని వారసులకు కల్పించే పథకం) మెడికల్ పూర్తి అయి మైన్స్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్లో శిక్షణ కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు వెంటనే యాజమాన్యం నియామక పత్రాలు అందజేయాలని కోరుతూ సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో గురువారం నాడు మణుగూరు ఏరియా జిఎం దుర్గం రామచందర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి బ్రాంచి కార్యదర్శి వై రాంగోపాల్ మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగిగా చేరాలని భవిష్యత్తుపై ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న వారసులు ఉద్యోగ నియామక పత్రాలు జాప్యం కావడంతో ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు వారిపై ఆధారపడిన కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడటంతో పాటు ఆందోళనకు కూడా గురి అవుతున్నారని వెంటనే నియామక పత్రాలు అందజేసి వెంటనే శిక్షణ ఇచ్చే విధంగా సింగరేణి యాజమాన్యం తగు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ నాయకులు మేకల ఈశ్వర్, మాజీ కార్మికులు ఎండి ఇమాముద్దీన్, బి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు సింగరేణి వృత్తి విద్య శిక్షణలు సద్వినియోగం చేసుకోవాలి



**జనవహిణి ప్రతినిధి-**సేవ అధ్యక్షురాలు శ్రీమతి దుర్గం సుమతి రామచందర్, పివి కాలనీ సీఈఆర్ క్లబ్ నందు గురువారం నాడు సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించబడిన మహిళల టైలరింగ్ మరియు బ్యూటిషియన్ కోర్సుల మూడు నెలల ఉచిత శిక్షణ కాలం ముగింపు కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏరియా సేవా అధ్యక్షురాలు శ్రీమతి దుర్గం సుమతి రామచందర్. మహిళలను ఉద్దేశించి ప్రసంగిస్తూ... సింగరేణి యాజమాన్యం సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సివ భావంతో నిర్వహిస్తున్న వృత్తి విద్య శిక్షణలను మరియు చేతివృత్తులను మహిళలు సద్వినియోగం చేసుకోని ఆర్థిక స్వావలంభన సాధించాలని తద్వారా మహిళలు తమ కుటుంబ అవసరాలు తీర్చుకోవడంతో పాటు ఆర్థిక ఎదుగుదలతో సమాజంలో గౌరవప్రదంగా జీవించవచ్చని సూచించారు.అనంతరం సభాధ్యక్షులు డిజిఎం (పర్సనల్) ఎస్ రమేష్ మాట్లాడుతూ.. సింగరేణి యాజమాన్యం తమ సామాజిక బాధ్యతలో భాగంగా సింగరేణి కుటుంబాల మహిళలతో పాటు స్థానిక పరిసర ప్రాంత మహిళలకు కూడా వివిధ రకాల వృత్తి విద్యా శిక్షణలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. తద్వారా ఎందరో మహిళలు రాము స్వయం ఉపాధి పొందడమే కాకుండా పోకతంగా యూనిట్లు పెట్టుకొని సాటి మహిళలకు కూడా జీవనోపాది కల్పించే స్థాయికి ఎదిగారు కాబట్టి కొత్తగా పూర్తి చేసుకున్న మహిళలు కూడా వారిని స్ఫూర్తిగా తీసుకొని వృత్తి నైపుణ్యత పెంచుకొని మంచి స్థాయికి ఎదుగాలని సూచించారు. అనంతరం వారు నేర్చుకున్న ట్రైలరింగ్ మోడల్స్, బ్యూటీషియన్ ఎల నిర్వహిస్తున్నారో కూడా అతిథులు ప్రత్యక్షంగా చూశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు లేడీస్ క్లబ్ సభ్యులు శ్రీమతి కవిత శ్రీనివాస చారి, శ్రీమతి భాస్కరి వెంకట రమణ, శ్రీమతి వీసం రామ కృష్ణయ్య, సీనియర్ ఏర్సనల్ అధికారి శ్రీ సింగు శ్రీనివాస్, ఏరియా సేవ సెక్రటరీ శ్రీమతి పాకిర గారు, ఇతర సేవ సభ్యులు, తదితరులు పాలుగోన్నారు.

# బీసీలకు అండగా తెలుగుదేశం నిలుస్తుంది..!

**- ఎన్.ఎమ్.డి ఫరూక్, మాజీ మంత్రి, టీడీపీ నంద్యాల ఇంచార్జ్.**



**నంద్యాల ప్రతినిధి. జనవరి 25. జనవాహిణి న్యూస్.**

తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు నంద్యాల పట్టణం మరియు నంద్యాల మండలాలకు సంబంధించి జయహో బీసీ కార్యక్రమాన్ని 25వ తేదీ ఖలీల్ థియేటర్ ప్రాంగణంలో ఫరూక్ ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. ఈ సభకు పెద్ద ఎత్తున బీసీలు, ప్రజలు హాజరయ్యారు.ఎన్.ఎమ్.డి ఫరూక్ మాట్లాడుతూ బీసీ సబ్ ప్లాన్ కోసం చంద్రబాబుగారు 36వేల కోట్లకు పైగా ఖర్చు చేశారన్నారు. ఇప్పుడున్న జగన్ ప్రభుత్వం 76వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించారన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీల కోసం ప్రవేశపెట్టిన 30పైగా పథకాలను జగన్ రద్దుచేసి, బీసీలకు తీరని ద్రోహం చేశాడన్నారు. ఫరూక్ గారితో పాటు మిగతా నాయకులందరూ మాట్లాడుతూ వైసిపి పాలనలో అణచివేతకు గురైన బీసీ ప్రజల సమస్యల కోసం పోరాడుతున్న బీసీ నేతలపై అక్రమ కేసులు బనాయించి, ముప్పు తిప్పలు పెట్టారన్నారు. వీరందరికోసం అండగా తెలుగుదేశం ఎల్లపుడూ పోరాడుతుందని అన్నారు. తెలుగుదేశం బీసీలకు రాజ్యాధికారం ఇస్తే, జగన్ బీసీలను బానిసలుగా చేశారన్నారు. వైసిపి పెత్తందారీ వ్యవస్థ నుండి మన బీసీలను కాపాడుకోవాలనుకుంటే, చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీలకు సంక్షేమంతో పాటు, బీసీ రక్షణ చట్టాన్ని తీసుకొచ్చి వారికి అండగా ఉంటామన్నారు.

ఈ సభలో పాల్గొన్న నాయకులు: మల్లెల రాజశేఖర్ గౌడ్ నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఎన్ఎండి.ఫిరోజ్ నంద్యాల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి, డా.బాబన్, టౌన్ ప్రెసిడెంట్ మణియార్ ఖలీల్, ఏవిఆర్.ప్రసాద్, జిల్లెల్ల శ్రీరాములు, గోవింద్ నాయుడు, బోయ రామకృష్ణ, ఉప్పరి సురేష్, బుగ్గ రాముడు, విజయగౌరి యాదవ్, కౌన్సిలర్ జైనాబీ, ఇంచార్జ్ దూదేకుల దస్తగిరి, కౌన్సిలర్ నాగార్జున, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# నెట్ బాల్ క్రీడలో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన బనగానపల్లె విద్యార్థి సాయి సుమంత్.



**నంద్యాల ప్రతినిధి. జనవరి 25. జనవాహిణి న్యూస్.**

ఎస్.డీ.ఆర్ కాలేజీలో ఇంటర్ సెకండియర్ చదువుతూ క్రీడల్లో రానిస్తున్న బనగానపల్లె పట్టణం 6వార్డు నాయీబ్రాహ్మణ వీధికి చెందిన విద్యార్థి బూర్గల సాయి సుమంత్ గ్రామస్తాయి నుండి రాష్ట్ర స్తాయి వరకు బాస్కెట్ బాల్, స్విమ్మింగ్, నెట్ బాల లో ఆడుతూ గెలుపొంది అనేక శీల్డ్స్ ప్రశంసా పత్రాలు పొందిన సాయి సుమంత్ తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్ నగర్ లో జరిగిన జాతీయ స్థాయి నెట్ బాల్ క్రీడలో మంచి ప్రతిభ కనపరచడం జరిగింది అని ఎస్.డీ.ఆర్ కరెస్పాండెంట్ కొండారెడ్డి, కాలేజీ కోచ్ లు పెనుమచ్చు తేజశ్వని, నవీన్ కుమార్ తెలియజేశారు. అందులో భాగంగా పార్లమెంట్ సభ్యులు పోచ బ్రహ్మానంద రెడ్డి గారిని కలిసి జాతీయ స్థాయిలో వచ్చిన ప్రశంసా పత్రాలు, మెడల్స్ చూపించడం జరిగింది. అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థి సాయిసుమంత్ ఆడేందుకు సహకారం అందించాలని సాయిసుమంత్ పేరెంట్స్ బూర్గల మాదవి వెంకటసుబ్బయ్య ఎమ్మెల్యే ని కోరడం జరిగింది. ఈ సందర్బంగా నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి, విద్యార్థి సాయిసుమంత్ గెలుచుకున్న మెడల్స్ ను విద్యార్థి మెడలో వేసి అభినందించడం జరిగింది. విద్యార్థి అంతర్జాతీయ స్థాయిలో ఆడేందుకు అండగా ఉంటానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి మల్లుగాల్ల సుబ్బరాయుడు మరియు వెంకటేశ్వర్లు మరియు ట్రెజరర్ నాగపుల్లయ్య, శ్రీ సీతారామ లక్ష్మ హనుమ సమేత త్యాగరాజ స్వామి దేవస్థానం చైర్మన్ మల్లుగాల్ల సుబ్బరాయుడు మరియు దేవస్థాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కుల జనగణన కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

**- బిఎల్ఎఫ్ చైర్మన్ నల్లా సూర్యప్రకాష్**




**కామారెడ్డి జనవరి 25 జనవాహిణి** తెలంగాణ రాష్ట్రంలో బిసి కులాల జనగణన జరుపుతామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో చేసిన వాగ్దానం ప్రకారం బిసి కులాల జనగణనతోపాటు మొత్తం కుల జనగణన జరపాలని బిఎల్ఎఫ్ చైర్మన్ నల్లా సూర్యప్రకాష్ డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో 93శాతం ఉన్న బహుజన ప్రజలకు అన్ని రంగాల్లో సమాన వాటా కల్పించాలంటే కుల జనగణన జరపాలని కోరారు.బిఎల్ఎఫ్ రాష్ట్ర 6వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈరోజు హైదరాబాద్ బాగలింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుండి ఓంకార్ భవన్ వరకు ప్రదర్శన నిర్వహించారు.అనంతరం ఓంకార్ భవన్ బీఎన్ హాల్ జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బహుజన రాజ్యాధికారం లక్ష్యంగా ఏర్పడిన బిఎల్ఎఫ్ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి పార్టీలకు ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగి రాజ్యాధికారం సాధించినప్పుడు మాత్రమే మెజారిటీ బహుజన ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ సాదు మాల్యాద్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బహుజన లెఫ్ట్ ఫ్రంట్-బిఎల్ఎఫ్ స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ లో సైతం బిఎల్ఎఫ్ ఏర్పాటు చేయడం జరిగిందని భవిష్యత్తులో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో బహుజన రాజ్యాధికారం లక్ష్యంగా చేసుకుని ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు పోలిట్బ్యూరో సభ్యులు ఉపేందర్ రెడ్డి, బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్ పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ , బిసిపి రాష్ట్ర కార్యదర్శి కె. పర్వతాలు, బిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఎస్. సిద్దిరాములు, బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ వనం సుధాకర్ , ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకట్ స్వామి రాష్ట్ర నాయకులు వస్కుల మట్టయ్య కె.మధు

# బిటిపిఎస్ లో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం..

**- - బిటిపిఎస్ సి.ఈ, ఇంజనీర్లు, కార్మిక సంఘ నాయకులు, కార్మికులు ప్రతీజ్ఞ..**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవహిణి ప్రతినిధి**

బిటిపిఎస్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డా.. బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా ప్లాంట్ సి.ఐ బిచ్చన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం లో ఓటు హక్కు కల్పించి ఓటు ద్వారా మనకి నచ్చిన నాయకున్ని ఎన్నుకునే అవకాశం కల్పించిన అంబేద్కర్ కి ధన్యవాదాలు తెలిపారు.. అంతే కాకుండా ఈ ఓటు హక్కులో మహిళలకు చోటు కల్పించడం ద్వారా శ్రీమతి ఇందిరాగాంధీ మన దేశానికి ప్రధానమంత్రి కాగలిగారని ఆయన కొనియాడారు.. ప్రతి ఒక్కరు చరిత్ర తెలుసుకోవాలని అన్నారు. అనంతరం బిటిపిఎస్ సి.ఈ బిచ్చన్న ప్లాంట్ ఇంజనీర్లు, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు ఓటర్ల ప్రతీజ్ఞ చేశారు..ఈ కార్యకమంలో బిటిపిఎస్ ఇంజనీర్లు, కార్మిక సంఘ నాయకులు, కార్మికులు పాలుగోన్నారు.

# హార్టెక్స్ పరిశ్రమ కార్మికులకు చెక్కులు పంపిణీ చేసిన లేబర్ కమిషనర్




పటాన్చెరు జనవరి 25 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)బీఐడిఏ బొల్లారం పారిశ్రామికవాడలోని హార్టెక్స్ రబ్బరు పరిశ్రమ యాజమాన్యం కార్మికులకు కనీస వేతనాలను ఇవ్వడం లేదంటూ రాష్ట్ర కార్మిక నాయకులు రాములు నాయక్ మాజీ ఎమ్మెల్సీ మరియు వి.వరప్రసాద్ రెడ్డిలు జాయింట్ లేబర్ కమిషనర్కి ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన జాయింట్ లేబర్ కమిషనర్ చతుర్వేది రవీందర్ రెడ్డి'లు యజమాన్యంతో మాట్లాడి కార్మికులకు న్యాయం చేశారు. ఈ మేరకు గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని పరిశ్రమకు చెందిన 40 మంది కార్మికులకు తొమ్మిది లక్షల రూపాయల(9,00,000/-) చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్మికులకు సంబంధించిన లేబర్ కమిషనర్'కు ఇతర అధికారులకు కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం.ఎస్ కార్మిక నాయకులు రియాజ్ హార్టెక్స్ కంపెనీ కార్మిక యూనియన్ నాయకులు లఖన్ సింగ్ ఉద్యానంద్ ఉమాకాంత్ సునీల్ సింగ్ జితేందేర్ యాదవ్ సతీష్ సింగ్ ధర్మేందర్ యాదవ్ శ్రీరామ్ తివారీ అఖిలపక్ష నాయకులు, కార్మికులు, మున్సిపల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు గెలుపు తో మేడరం లో సమ్మక్క సారక్క లకు మొక్కులో మాజీ జడ్పీటీసీలు మైదం భారతి వరప్రసాద్, నాగినేని

**మంత్రి శ్రీధర్ బాబు గెలుపు తో మేడరం లో సమ్మక్క సారక్క లకు మొక్కులో మాజీ జడ్పీటీసీలు మైదం భారతి వరప్రసాద్, నాగినేని**

పెద్దపల్లి:రామగిరి (జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ రామగిరి: మంథని నియోజకవర్గంలో రావణ రాజ్యం పోయి.. రామరాజ్యం వచ్చిందని, మంత్రి శ్రీధర్ బాబు గెలుపు తో మేడరం లో సమ్మక్క సారక్క లకు మొక్కు చెల్లింపులో మాజీ జడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్. నాగినేని లు అన్నారు. బుధవారం సమ్మక-సారక్కలకు మొక్కులు చెల్లించుకున్న అనంతరం మైదం భారతి వరప్రసాద్ మాట్లాడుతూ అక్టోబర్ 17వ తేదీన శ్రీధర్ బాబు భారీ మెజారిటీతో గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేసి ప్రభుత్వంలో కీలక మంత్రి పదవి తీసుకోవాలని అమ్మవార్లను మొక్కుకున్నామని, అనుకున్నట్లుగానే అమ్మవారి ఆశీర్వాదాలతో శ్రీధర్ బాబు మంథని ఎమ్మెల్యేగా గెలిచి, రాష్ట్ర మంత్రిగా కిలక బాధ్యతలు తీసుకోవడంతో సమ్మక్క సారక్కలకు మేడారంలో కుటుంబ సభ్యులు. కాంగ్రెస్ నాయకులతో పాటు నాగిని జగన్ మోహన్ రావు తో కలిసి అమ్మ వారికీ మొక్కలు చెల్లించుకున్నమన్నారు. అమ్మవారి ఆశీర్వాదాలతో మళ్ళీ వచ్చే ప్రభుత్వంలో శ్రీధర్ బాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాలని అమ్మవార్లకు మొక్కుకున్నట్లు వారు తెలిపారు. మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు మాట్లాడుతూ శ్రీధర్ బాబు మరింత ఉన్నత స్థానానికి ఎదిగి మంథని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా అమ్మవారు శక్తి ప్రసాదించాలని మొక్కుకున్నమని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేద ప్రజలకు ఆరు గ్యారెంటీ పథకాలతో ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఇప్పటికే రెండు పథకాలు అమలు చేసి ప్రభుత్వం చూపించిందని, మరో నాలుగు పథకాలను త్వరలోనే అమలవుతాయన్నారు. వారి వెంట ఆదివారం పేట కాంగ్రెస్ నాయకులు మైదం బుచ్చయ్య, వెపచేట్టు రాజేశం. అట్టె తిరుపతి రెడ్డి. చింతల శ్రీనివాస్ రెడ్డి. కన్నూరి నర్సింగరావు. చేవుల కొటి. గొడితల సంతోష్, కన్నూరి శ్రీకాంత్ తో 30 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీ గా ఎన్నికైనందుకు సంబరాలు



కామారెడ్డి జనవరి 25 జనవాహిణి కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తా లో టీజేఎస్ ఆధ్వర్యంలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ గా నియామకం అయిన తెలంగాణ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం సార్ కి అభినందనలు తెలుపుతూ టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కుం లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ ఇది తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవం అని,అనేకమంది ఉద్యమకారుల పోరాటాల సమిష్టి ఫలితం అని అన్నారు.తెలంగాణ ఉద్యమ మలిదశ పోరాటంలో కీలకంగా వ్యవరించి తెలంగాణ సాధన కోసం నిరంతరం శ్రమించిన పోరాట యోధుడు అని అన్నారు.ఈ పదవి రేపటి ప్రజాస్వామిక పాలనకు ఒక మార్గం చూపె విధంగా ఉంటుందని అన్నారు.తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపించిన కోదండరాం గారికి ఇది సముచిత గౌరవం అని,కాంగ్రెస్ తో పొత్తు ధర్మంలో భాగంగా మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతు తెలుపుతూ గెలుపుకు తీవ్ర ప్రయత్నాలు చేసిన టీజెఎస్ ని గుర్తించి ఎమ్మెల్సీ పదవి ఇచ్చినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి,ప్రభుత్వ సలహాదారు,మాజీ మంత్రి షబ్బీర్ అలీ గారికి కామారెడ్డి జిల్లా టీజేఎస్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజ్,జిల్లా నాయకులు పూల్ సింగ్ రాథోడ్,రాజు యాదవ్,ప్రకాష్,నవీన్ కుమార్, ఈశ్వర్,ప్రకాష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేయాలి

**- మత్తు పదార్థాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత**

**- కల్లులో అల్ప్రాజోలెం కలుపకుండా కల్లు డీపోలపై గట్టి నిఘా పెట్టాలి**

**- కల్లు డిపోలలో మత్తు మందు కలపవద్దని ఆదేశం ఆబ్కారీ శాఖ**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



కామారెడ్డి, జనవరి 25, జనవాహిణి మత్తు పదార్థాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. తేలికగా డబ్బులు సంపాదించవచ్చేనే ఆలోచనతో యువత అక్రమ మత్తు పదార్థాలు రవాణాతో పాటు వాటికి బానిసలవుతున్నారని, ఆదిలోనే గుర్తించి అరికట్టాలని అధికారులకు సూచించారు. కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేయుటపై గురువారం కలెక్టరేట్ లోని మినీ సమావేశమందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ సింధు శర్మతో కలిసి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రగ్ ఫ్రీ తెలంగాణ గా మార్చాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, , మన జిల్లాలో కూడా గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగం పూర్తిగా అరికట్టుటకు పొలిసు, ఆబ్కారీ, వ్యవసాయ తదితర శాఖలు కంకణబద్ధులై పనిచేయాలని కోరారు. గంజాయి సాగు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, కల్లులో అల్ప్రాజోలెం కలుపకుండా కల్లు డీపోలపై గట్టి నిఘా పెట్టాలని అన్నారు. ఒక్క గ్రాము అల్ప్రాజోలెం తో 800 లీటర్ల మత్తు కల్లు తయారుచేయవచ్చని, దీనికి బానిస అయిన వారు 3,4 రోజులు తాగకపోతే ఫిట్స్ రావడం, పిచ్చిగా ప్రవర్తించడం జరుగుతుందని అన్నారు. మత్తుపదార్థాల వాడకం వళ్ళ ఆరోగ్యం క్షీణించడమే గాక నేరస్తులుగా మరీ ప్రమాదముందని యువత తల్లిదండ్రులలో అవగాహన కల్పించాలన్నారు. ఇటువంటి వారిని ముందుగానే గుర్తిస్తే మానసిక వైద్య నిపుణులచే చికిత్స చేయిస్తామన్నారు. జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో యాంటి డ్రగ్ కమిటీలు ఏర్పాటుచేసి ఆయా కమిటీల నేతృత్వంలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.

ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో (7) గురు యువత మత్తును ఇచ్చే హషిహ్ ఆయిల్ వాడుతున్నారని గుర్తించి పట్టుకున్నామని, ఇది ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతాల నుండి వస్తున్నదని గుర్తించి చర్యలు తీసుకున్నామన్నారు. మత్తు పదార్థాలు వల్ల జరిగే అనర్థాలపై యువతకు సానుకూల దృక్పథందో అవగాహన కలిగించాలని, కళాశాలల దరిదాపుల్లోకి రాకుండా కట్టడి కట్టడి చేయుటకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.. ఆబ్కారీ శాఖ సూపరింటెండెంట్ రవీంద్ర రాజు మాట్లాడుతూ జిల్లాలో విస్తృత దాడులు చేస్తూ గంజాయి వంటి మత్తు పదార్థాల నివారణకు కృషి చేస్తున్నామని, గత బుధవారం 800 గ్రాముల గంజాయి పట్టుకున్నామని అన్నారు. కల్లు డిపోలకు కూడా మత్తు మందు కలపవద్దని ఆదేశించామని, ఇటువంటివి దృష్టికి వస్తే తమకు సమాచారమందించాలని, పేరు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ సమావేశంలో డీఈఓ రాజు, ట్రాస్కో ఎస్ ఈ రమేష్ బాబు, డి.ఏ.ఓ. భాగ్యలక్ష్మి, వైద్య శాఖ ప్రతినిధులు వేణుగోపాల్, , పద్మజ, సి డబ్ల్యు సి చైర్మన్ సెత్యనారాయణ రెడ్డి, డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ రాజా రెడ్డి, ఎఫ్.ఆర్.ఓ. రమేష్, డిఎస్పీ ప్రకాష్, రవాణా శాఖ ఏం.ఐ. శ్రీనివాస్ రెడ్డి, ఆర్.టి.సి. డిపో మేనేజర్ ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**-పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మైపాల్ రెడ్డి**



పటాన్చెరు జనవరి 25 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)

బీపటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ నల్తూరు సర్పంచ్ జనార్దన్ మండల అధ్యక్షులు రాజేష్ కాజిపల్లి సర్పంచ్ సత్యనారాయణ శివనగర్ సర్పంచ్ కృష్ణ రేఖ నాయి కోటి లక్ష్మణ్. నాగభూషణం. రాజు. ఇంతియాజ్. రాజు. మల్లేష్. గణేష్. నిఖిల్ జిన్నారం మండల సోషల్ మీడియా అధ్యక్షులు భీమ్ రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.

# గ్రామ అభివృద్ధి తమ బాధ్యత తమ లక్ష్యం

**- మంగంపేట్ గ్రామ సర్పంచ్ ప్రశాంతి నరేందర్**



పటాన్చెరు జనవరి 25 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)బీ

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల పరిధిలోని మంగంపేట్ గ్రామంలో ఈరోజు గ్రామ పరిధిలోని ఓమనకుంట అభివృద్ధి చేయుటకు నేషనల్ అగ్రో ఫౌండేషన్ ఏషియన్ కంపెనీ వారు ముందుకు వచ్చారు కావున స్థానిక సర్పంచ్ ప్రశాంతినరేందర్ భూమి పూజ చేసి గ్రామ అభివృద్ధికి శంకుస్థాపన చేసి హిటాచితో పనులను ప్రారంభోత్సవం చేయడం జరిగింది ప్రశాంతి నరేందర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి తమ బాధ్యత తమ కర్తవ్యం అని వారు తెలపడం జరిగింది గ్రామ అభివృద్ధి చేసేందుకు ముందుకొచ్చిన నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ఏషియన్ కంపెనీ వారు ముందుకొచ్చి మాకు సహకరిస్తున్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు గ్రామ ప్రజల తరఫున తెలియజేస్తున్నాము అని గ్రామ సర్పంచ్ ప్రశాంతి నరేందర్ తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వార్డుసభ్యులు కో ఆప్షన్ సభ్యులు గ్రామపెద్దలు కంపెనీ ప్రతినిధులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు సుబ్బరాముని హుండీ ఆదాయం రూ.23లక్షల 76వేలు.

**- ఆలయ ఈవో యం.రామకృష్ణ.**



నంద్యాల ప్రతినిధి. జనవరి 25. జనవాహిణి న్యూస్.


ప్రముఖ శైవక్షేత్రం లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవము పాణ్యం మండలం, ఎస్.కొత్తూరు గ్రామములో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానము నందు, గురువారం నిర్వహించిన హుండీ లెక్కింపు వల్ల 23లక్షల 76వేల 741 రూపాయలు నగదు, 6 గ్రామల 600 మిల్లిగ్రాముల బంగారం, రెండు కేజీల 837 గ్రాముల వెండి వచ్చినట్లు ఆలమ ఈవో యం.రామక్రిష్ణ తెలుపారు. 12/10/2023 నుండి నేటి వరకు ఈ ఆదాయము వచ్చినట్లు ఆయన తెలుపారు. ఈ లెక్కింపు నంద్యాల డివిజన్ దేవాదాయ శాఖ తనిఖీ అధికారి శశికుమార్ ఆధ్వర్యములో నిర్వహించబడినది. ఈ కార్యక్రమములో గ్రామపెద్దలు జి.క్రిష్ణారెడ్డి, ప్రధాన అర్చకులు స్వామి, బీరం శివరామిరెడ్డి, మిలిటరి సుబ్బారెడ్డి, అప్రైజర్ మాదవస్వామి, బ్యాంక్ అధికారులు అఖిత. నంద్యాల సేవకులు, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ ఫిరాయించిన ఇద్దరు కౌన్సిలర్లు...

## - అభివృద్ధి కోసమా, వారి స్వలాభం కోసమా ?

## - స్థానిక ఎమ్మెల్యేకి అమ్ముడు పోయారా....?





**తాండూరు జానవాహిణి ప్రతినిధి :-** తాండూరు పట్టణంలో బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీకి భారీ షాక్. వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలో గెలుపొందిన ఇద్దరు కౌన్సిలర్లు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సమక్షంలో 8వ వార్డు కౌన్సిలర్ వెంకటేశం గౌడ్, 14వ వార్డు కౌన్సిలర్ బాంబిన యహిమ ఖాన్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఎమ్మెల్యే గా గెల్చిన తర్వాత తాండూరు మార్పు మొదలైందని, తాండూరులో రాజకీయంగా ప్రశాంతమైన వాతావరణం ఏర్పడింది కాబట్టి మనోహర్ రెడ్డికీ కాంగ్రెస్ పార్టీ కీ మద్దతుగా ఉండాలని పార్టీ మారడం జరిగిందని అన్నారు. కౌన్సిలర్లు పార్టీ ఫీరాయించడంతో స్థానిక వార్డ్ ప్రజలు విమర్శలు కురిపిస్తున్నారు. పూటకో పార్టీ మారుతూ ప్రజలను మబ్బె పెడుతున్నారు. అభివృద్ధి కోసమా..? లేక సొంత స్వలాభం కోసమా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. 8వ వార్డు కౌన్సిలర్ ఎన్నికైన సంవత్సరాల్లో 2 సార్లు పార్టీ ఫిరయించడం, ఒకరిని దాటి మరొకరి చెంతకు చేరడంతో నమ్ముకొని ఓట్లు వేసిన ప్రజలకు వెన్నుపోటు పొడుస్తున్నారు. వార్డు లో చేసిన అభివృద్ధి శూన్యం. అప్పుడు మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, తాజాగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చంకనెక్కిన వైనం. పార్టీలు మారడం పైన ఉన్న శ్రద్ధ..వార్డ్ అభివృద్ధి పై పెట్టలేదనే వాదనలు ఉన్నాయి. కౌన్సిలర్ గా గెలిపించిన వార్డు ప్రజలకు ఏమి చేయలేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మురళి గౌడ్, అబ్దుల్ రవూఫ్, బాల్ రెడ్డి, నర్సింహులు, మక్సుద్ బాయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# - రక్తహీనతతో బాధపడుతున్న మహిళలకు సకాలంలో రక్తం అందజేత

## - ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



**కామారెడ్డి జనవరి 25 జనవాహిణి** రక్తహీనతతో బాధపడుతున్న మహిళలకు అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావలసిన రక్త నిల్వలు రక్తనిధి కేంద్రాలలో వారికి లభించకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో బిబీపేట్ గ్రామానికి చెందిన బచ్చు శ్రీధర్ కుమార్ సహకారంతో సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రపంచంలో రక్తదానానికి మించిన విలువైన సహాయం మరొకటి లేదని,రక్తదానం చేయడం అంటే ఒకరి ప్రాణాలను కాపాడడం అని అన్నారు. ప్రాణాలను కాపాడడం కంటే మించిన సహాయం మరొకటి ఉండదని అన్నారు. డబ్బులేకుండా సహాయం చేయడానికి ప్రతి ఒక్కరికి రక్తదానం చేసే అవకాశాన్ని భగవంతుడు అవకాశం కల్పించాడని,రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి అన్నారు. రక్తదాత బచ్చు శ్రీధర్ కుమార్ కు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరపున అభినందనలు తెలియజేశారు. రక్తదానం చేయాలనుకున్న వారు వారి యొక్క వివరాలను 9492874006 నంబర్ కి పంపించాలని విజ్ఞప్తి చేశారు.

# ఓటు హక్కుతో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్







**కామారెడ్డి, జనవరి 25, జనవాహిణి** రాజ్యాంగం మనకు కల్పించిన గొప్ప ఆయుధం ఓటు హక్కని, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. 14వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో కొందరికే ఓటు అవకాశముండేదని, మహిళలకు ఓటు హక్కే లేదని, కానీ దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక సమాజంలో ఉన్న అన్ని వర్గాలకు రాజ్యాంగంలో సమానంగా ఓటు హక్కు కల్పించిందని అన్నారు. గతంలో ఓటు హక్కు 21 ఏళ్ళకు ఉండగా 1989 నుండి 18 ఏళ్లకు కుదించిందని, ఏడాదిలోనాలుగు సార్లు ఓటరుగా నమోదు చేసుకోవడానికి భారత ఎన్నికల కమీషన్ అవకాశం కల్పించిందని అన్నారు. ప్రపంచంలోని పెద్ద పెద్ద దేశాలలో ఎన్నికల నిర్వహణ ఒక ప్రవాసం కాగా మన దేశంలో చక్కటి వ్యవస్థతో మెషిన్ల ద్వారా ఎన్నికలు సజావుగా నిర్వహిస్తూ కొన్ని గంటలలోనే ఫలితాలు వెల్లడిస్తున్నామని, ప్రపంచ దేశాలు నివ్వెరపోతున్నాయని అన్నారు. ప్రజాస్వామ్యంలో యువతను మరింత భాగస్వాములను చేసేలా వారిలో ఓటు హక్కు పై అవగాహన కలిగించుటకు ప్రతి ఏటా జనవరి 25 న జాతీయ ఓటరు దినోత్సవంగా నిర్వహిస్తున్నామని, ఈ సంవత్సరం ఓటును మించి ఏమి లేదు.. నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను సందేశంతో ఎన్నికల సంఘం కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని అన్నారు. ఓటరుగ నమోదు చేయడం, ఓటరు జాబితా రూపకల్పనలో బూతు స్థాయి అధికారులు పాత్ర కీలకమని, వారి కృషి వల్లే ఎన్నికలు సజావుగా నిర్వహించగలుగుతున్నామని ఈ సందర్భంగా వారిని అభినందించారు.. , ట్రాన్సజెండర్లు, దివ్యంగులు ,వృద్దులు ఓటు వేయుటకు ఎన్నికల కమీషన్ ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నదని, ఓటింగ్ శాతం కూడా మెరుగయ్యిందని అన్నారు. అనంతరం నూతనంగా ఓటరుగా నమోదయిన యువతీ, యువకులకు కలెక్టర్ ఫోటో ఎపిక్ ఓటరు కార్డులను అందజేశారు. అదేవిధంగా సీనియర్ సిటిజన్లను, దివ్యంగులను, ట్రాన్సజెండర్లను సన్మానించారు. ఓటు ప్రాముఖ్యతపై డివిజనల్ , జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీలలో విజేతలకు మెమెంటో, ప్రశంసా పత్రాలతో సన్మానించారు. అంతకు ముందు కుల, మత వర్గ,బాషా బేధము లేకుండా ఎన్నికలలో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. శ్రీనివాస్ రెడ్డి, సిపిఒ రాజారామ్, డిపిఓ శ్రేనివాస్, ట్రెజారి అధికారి సాయిబాబ, మత్స్య శాఖ సహాయ సంచాలకులు వరదా రెడ్డి, భూగర్భ జల సహాయ సంచాలకు లు సతీష్ యాదవ్, కలెక్టరేట్ ఏ.ఓ. లు అహ్మద్ ఎలక్షన్ పర్యవేక్షకులు సాయి భుజంగం, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# బీఎస్పీ కరీంనగర్ పార్లమెంటు పరిధిలో హుస్నాబాద్ నియోజకవర్గం ముఖ్య నాయకుల విస్తృత సమావేశం




**(తౌటు దిలీప్ హుస్నాబాద్ రిపోర్టర్)** హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో ఉన్న మండలాలు అక్కన్నపేట కోహెడ చిగురుమామిడి సైదాపూర్ భీమవరం పల్లె ఎల్కతుర్తి నాయకులు తేదీ 27-01-2024 శనివారం రోజున క్యాస్య కాంప్లెక్స్ హాలో నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కని భాను రాష్ట్ర కార్యదర్శి దొడ్డ సమ్మయ్య కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి దాసరి ఉష హాజరవుతున్నారు కావున సిద్దిపేట జిల్లా నాయకులు అసెంబ్లీ మండలం సెక్టార్ పోలింగ్ బూత్ నాయకులు హాజరు కావాలని హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడిగా వేల్పుల రాజు పిలుపునిస్తున్నాను

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం





**కామారెడ్డి జనవరి 25 జనవాహిణి** కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో 14వ జాతీయ ఓటర్ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో అందరూ ఓటు హక్కు ప్రతిజ్ఞ చేయడం జరిగింది జాతీయ ఓటర్ డే జరుపుకోవడం ద్వారా ఓటు ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని, ప్రజాస్వామ్యానికి పునాది ఓటు అని అన్నారు మహిళలు, పురుషులు, ధనికులు, పేదలు ,సాధారణ పౌరునికై నా ఓటు విలువ సమానంగా ఉంటుందని అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డి తెలిపారు

# గణతంత్ర దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన



**కామారెడ్డి జనవరి 25 జనవాహిణి** కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో శుక్రవారం నిర్వహిస్తున్న గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించారు ఈ సందర్భంగా అధికారులకు తగు సూచనలు ఇచ్చారు ఆయన వెంట ఆర్డిఓ శ్రీనివాసరెడ్డి జిల్లా అధికారులు ఉన్నారు

# ప్రమాద బీమా చెక్కుల పంపిణీ

**కామారెడ్డి జనవరి 25 జనవాహిణి** గురువారంరోజు కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ టిఆర్ఎస్ పార్టీ దోమకొండ మండలం అంబర్పేట గ్రామ అధ్యక్షులు సిరికొండ లింగారెడ్డి ప్రమాదవశత్తు మరణించడం జరిగింది వారి కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ఇన్సూరెన్స్ డబ్బులను 2 లక్షల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబర్పేట సర్పంచ్ ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు



# ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించాలి

## - కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కామారెడ్డి, జనవరి 25, జనవాహిని**

ఫిబ్రవరి లో జరిగే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్, థియరీ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించుటకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయవలసినదిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ విద్యార్థులు 7650, ఒకేషనల్ విద్యార్థులు 1500 మంది, ద్వితీయ సంవత్సరంలో జనరల్ విద్యార్థులు 8034 కాగా ఒకేషనల్ విద్యార్థులు 1110 మంది పరీక్షలకు హాజరగుచున్నారని అన్నారు. ఫిబ్రవరి 1 నుండి 15 వరకు ప్రాక్టికల్ పరీక్షలు రెండు సెషన్స్ లలో ఉదయం, మధ్యాన్నం జరుగుతాయని అన్నారు. 16 న ఇంగ్లీష్ ప్రాక్టికల్స్, 19న ఎన్విరాన్మెంట్ పరీక్షలు జరుగుతాయన్నారు. అదేవిధంగా థియరీ పరీక్షలు ఫిబ్రవరి 28 నుండి మార్చ్ 14 వరకు జరుగవుతాయని కలెక్టర్ తెలిపారు. ఇట్టి పరీక్షల నిర్వహణకు కామారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద లలో 50 కేంద్రాలలో నిర్వహించనున్నామని అన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్ష సమయానుకూలంగా బస్సులు నడపాలని, విద్యుత్ లో అంతరాయం కలగకుండా చూడాలని, పరీక్ష పత్రాలు, జవాబు పత్రాల రవాణాలో పొలిసు భద్రత కల్పించాలని, ప్రథమ చికిత్సకు తగు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. , ఈ సమవేశంలో ఎస్పీ సింధు శర్మ, ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందిర, ఇంటర్మీడియేట్ నోడల్ అధికారి షేక్ సలాం తదితర అధికారులు పాల్గొన్నారు.

# అమలు కాని హామీలను ఇచ్చింది బిఆర్ఎస్ పార్టీయే

## - జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్



**(జనవాహిని బ్యూరో భానుబాబు )**

చిగురుమామిడి జనవరి 25, 2024:

అమలు కానీ, ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చి మళ్లీ అధికారంలోకి రావాలని చూసింది బిఆర్ఎస్ పార్టీయేనని బిఅర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తుపెట్టుకోవాలనీ జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ విమర్శించారు. చిగురుమామిడి మండల కేంద్రంలో పత్రికా సమావేశంలో గీకురు రవీందర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు చెప్పిన బూటకపు మాటలను తెలంగాణ ప్రజలు విశ్వసించలేదని, విజ్ఞతతో కర్రు కాల్చి వాత పెట్టారన్నారు. అయినప్పటికీ కేటీఆర్ అహంకార పూరితంగా అడ్డగోలు విమర్శలు చేస్తున్నారన్నారు. గత 9 సంవత్సరాల పాలనలో కొత్త రేషన్ కార్డుల జాడే లేదని, డబుల్ బెడ్ రూమ్ ఊసే లేదని, కొత్త పెన్షన్లు ఇవ్వలేదని, దళిత బంధు, బిసీ బంధు పేర ఓట్లు దండుకోవాలనుకున్నరు. దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి, రైతులకు ఉచిత ఎరువుల పంపిణీలాంటి పథకాలను తుంగలో తొక్కారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ హామీలను ఇస్తే ఒక అడుగు ముందుకేసి రైతుబంధు 15వేలు, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్, వృద్ధులకు 5వేలు వికలాంగులకు 6వేలు పెన్షన్ ఇస్తామంటే ప్రజలు బిఅర్ఎస్ ను ఎందుకు నమ్మలేదో చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టిందనీ, ఇప్పటికే రెండు పథకాలు అమలయ్యాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నారనీ, ప్రజా పాలనతో ప్రజలకు మరింత దగ్గరౌతున్నారనీ, ప్రగతి భవన్ ను ప్రజా భవన్ గా మార్చారన్నారు. అధికారం పోయిందని నిరాశ నిస్పృహతో అహంకారంగా అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. ఇలాగే మతి భ్రమించి మాట్లడితే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మీరు పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క స్థానం గెలువలేరని, డిపాజిట్లు కూడా రావన్నారు. ఈ పత్రికా సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి చిటుమల్ల రవీందర్, డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, మండల ప్రధానకార్యదర్శి పూల లచ్చిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు వరుకోలు సంతోష్, గట్టు ప్రశాంత్, జిల్లెల్ల రమేష్, కోనేటి రాములు, ఆకుల మల్లిఖార్జున్, కవ్వంపల్లి సంజీవ్, జిల్లెల్ల భగవాన్ ప్రసాద్, దుళిమిట్ట నర్సింహారెడ్డి, పోటు మల్లారెడ్డి, అల్లి భాస్కర్, వంగాల రాఘవ రెడ్డి, సుంకరపల్లి అంజి, ఒంటెల మల్లారెడ్డి, సురుగూరి తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు జిల్లా సంఘం కాలెండర్ ఆవిష్కరణ



**కామారెడ్డి జనవరి 25 జనవాహిని** కామారెడ్డి జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ జితేశ్ వి. పాటిల్ చేతుల మీదుగా తెలంగాణ మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం, కామారెడ్డి జిల్లా సంఘం యొక్క కాలెండర్ ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమములో కామారెడ్డి జిల్లా మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం అధ్యక్షులు మల్లిఖార్జున్ రెడ్డి, స్టేట్ జాయింట్ సెక్రటరీ చిన్నారెడ్డి, కోశాధికారి బాలకృష్ణ, అనంత్ రావ్, వెంకటేశం, శంకర్, బాలకిషన్, రాజవీర్, పూర్ణచంద్రొదయ కుమార్, సతీష్ కుమార్ పాల్గొన్నారు.

# మన ఓటు మన భవిష్యత్తు



**కామారెడ్డి జనవరి 25 జనవాహిని** బిక్కనూరు మండలంలోని అహ్మద్ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో విద్యార్థులకు ఓటు యొక్క ప్రాముఖ్యతను ఓటు యొక్క విలువను తెలియజేయడం జరిగింది. ప్రతి పౌరుడు తమ యొక్క ఓటు హక్కును వినియోగించాలని ఉపాధ్యాయులు సూచించడం జరిగింది మన ఓటు మన భవిష్యత్తును నిర్ణయిస్తుందని మన ఓటు ఉత్తమ సమాజం కొరకు ఉపయోగించాలని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేసి ఉత్తమ సమాజం కొరకు పాటుపడాలని తెలియజేసి విద్యార్థుల చేత ఓటరు ప్రతిజ్ఞ చేయించడం జరిగింది జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, చాత్రోపాధ్యాయులు బోధ నేతల సిబ్బంది పాల్గొనడం జరిగింది

# మణుగూరు ఎంజేపీటీ బీసీ హాస్టల్లో వైద్య శిబిరం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిని ప్రతినిధి**

ఎంజేపీటీ బీసీ బలుర వసతి గృహంలో మణుగూరు ఆరోగ్య కేంద్రం అద్వరంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిభిరంలో పీహెచ్సి విద్యాధికారి డాక్టర్ శివకుమార్ వైద్యపరీకషలు చేసి నివారణ మందులను పంపిణీ చేసారు.వీరిలో 90 మందిలో దగ్గు, జలుబు, జ్వరం తో భదపడితుండగా వారికి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రత మరియు, తడి బట్టలు వాడకూడదని సూచించారు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని, దోమలనివరణకు చర్యలు తీసుకోవాలని వాసతి గృహ నిర్వహిలకు సూచించారు ఈకార్యక్రమంలో రవి, ఉమేష్, ఎఎన్ఎం కృష్ణవేణి, భవానీ పాల్గొన్నారు.

# ప్రమాద బీమా చెక్కుల పంపిణీ

**కామారెడ్డి జనవరి 25 జనవాహిని**

కామారెడ్డి నియోజవర్గం మాచారెడ్డి మండలం మైసమ్మ చెరువు తండాకు చెందిన మంగ్యాకు , దోమకొండ మండలం అంబర్పేట కి చెందిన సరిత కి, మద్దికుంటకు చెందిన తులసమ్మకు, కామారెడ్డి మండలం సరంపల్లి గ్రామానికి చెందిన లావణ్య కు ,తిప్పాపూర్ కు చెందిన బిక్షపతి లకు ఒక్కొక్కరికి రెండు లక్షల చొప్పున మొత్తం 10 లక్షలు బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వభీమ నుండి మంజూరైన చెక్కులనుకామారెడ్డి నియోజవర్గ మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ ఆయన నివాసంలో గురువారం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ,సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు



# యువకుడు అదృషం



**కామారెడ్డి జనవరి 25 జనవాహిని** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని టేక్రియా గ్రామం చెందిన నరేందర్ అనే యువకుడు అదృష్టమైనట్లు దేవునిపల్లి ఎస్ఐ రాజు గురువారం ఒక ప్రకటన తెలిపారు నరేందర్ జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నిషన్ గా పనిచేస్తున్నాడని ఈయన ఈనెల రెండవ తేదీ రోజు హైదరాబాద్ వెళ్లి వస్తానని చెప్పి ఇంటికి తిరిగి రాలేదు పలుచోట్ల వెతికిన ఆచూకీ లభించలేదు నరేందర్ తండ్రి బాలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు పేర్కొన్నారు

# బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశానికి తరలిన కాంగ్రెస్ నాయకులు




**కామారెడ్డి జనవరి 25 జనవాహిని**

కామారెడ్డి పట్టణం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి గురువారం ఏజెంట్ల సమావేశానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు ,జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ దేవరాజ్ గౌడ్ పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి పంపర్ లక్ష్మణ్, గడ్డం చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు

# ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన మాలమహానాడు సభ్యులు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవహిని ప్రతినిధి**

ఏడూళ్ల బయ్యారం నూతనంగా వచ్చినా సబ్ ఇన్సపెక్టర్ టీ వెంకటప్పయ్యగారీని మర్యాదా పూర్వకంగ కలిసినా మాలమహానాడు పినపాక మండల కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గుది గోండ. రామకృష్ణ జిల్లా సహాయ కార్యదర్శి దాసరి రవి కుమార్ పినపాక మండల ఉపాధ్యక్షులు సల్ల మోహన్ యూత్ అధ్యక్షులు తేలి మున్నా యువజన నాయకులూ శ్రీకాంత్ తది తరులు పాల్గోన్నారు.

# భూపాలపల్లి నుంచి తిరుమలకు పాదయాత్ర



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవహిని ప్రతినిధి**

భూపాలపల్లి నుంచి తిరుమల వరకు సాగనున్న పాదయాత్రలో 6వ రోజు నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ నుంచి ఇనుగుర్తి వైపుగా పాదయాత్ర చేస్తున్న వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్, జయశంకర్ భూపాలపల్లి బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గండ్ర జ్యోతి.
ఈ యాత్రలో వారి వెంట మాజీ శాసన సభ్యులు శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి, సీనియర్ నాయకులు గులాం అజ్జల్, రేగొండ మండల వైస్ ఎంపీపీ కుందురు రాణి విద్యాసాగర్ రెడ్డి, శాయంపేట మండల వైస్ ఎంపీపీ లత లక్ష్మారెడ్డి, భక్తులు శంకరయ్య,ప్రేమ్, రమేష్, తిరుపతి నాయక్, అరవింద్ తదితరులు పాలుగోన్నారు.

జనవాహిని
ప్రతిక్షణం ప్రజలపక్షం

# విశాల్ రత్నం మూవీ విడుదలకు సిద్ధం

తమిళ హీరో విశాల్‌కు తెలుగులో కూడా మంచి మార్కెట్ ఉంది. ఆయన సినిమాలను తెలుగు ప్రేక్షకులు కూడా ఇష్టపడతారు. కారణం ఆయన తెలుగు నటుడే కావడం. కాకపోతే.. తమిళ ఇండస్ట్రీలో సెటిల్ అయ్యారు. అందుకే విశాల్ సినిమా కోసం తెలుగు ఆడియన్స్ కూడా ఎదురుచూస్తూ ఉంటారు. ఆయన హీరోగా వస్తున్న లేటెస్ట్ మూవీ రత్నం. మాస్ అండ్ యాక్షన్ చిత్రాల దర్శకుడు హరి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. అవుట్ అండ్ అవుట్ మాస్ కంటెంట్ వస్తున్న ఈ మూవీ నుండి ఇప్పటికే విడుదలైన టీజర్ ఆడియన్స్ ను విపరీతంగా ఆకట్టుకుంది. దీంతో ఈ సినిమా రిలీజ్ కోసం ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. అయితే తాజాగా ఈ సినిమా రిలీజ్ పై క్లారిటీ ఇచ్చారు మేకర్స్. రత్నం సినిమా ఏప్రిల్ 26న థియేటర్స్ లోకి రానున్నట్లు అధికారిక ప్రకటన చేశారు. దీంతో విశాల్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. సమ్మర్ లో విశాల్ మాస్ సంభవం చూడబోతున్నారు అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ సినిమాకు రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న ఈ సినిమాకు సంబందించిన ప్రమోషన్ పనులు కూడా త్వరలోనే మొదలుకానున్నాయి. వాటిలో భాగంగా.. ముందుగా రత్నం టీజర్ రిలీజ్ చేసి, ఆతరువాత వరుసగా సాంగ్స్ రిలీజ్ చేసి సినిమాపై హైప్ క్రియేట్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఇక విశాల్ నుండి వచ్చిన గత చిత్ర మార్క్ ఆంటోనీ బాక్సాఫీస్ దగ్గర మంచి విజయం సాధించింది. దీంతో రత్నం సినిమాపై అంచనాలు క్రియేట్ అవుతున్నాయి. అలాగే సినిమా కూడా ఉంటుందని, ఖచ్చితంగా విశాల్ కెరీర్ లో మరో బ్లాక్ బస్టర్ కన్ఫర్మ్ అంటూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు ఫ్యాన్స్. మరి నిజంగా ఈ సినిమా విశాల్ కు మరో హిట్టు అందిస్తుందా అనేది తెలియాలంటే మరో రెండు నెలల ఆగాల్సిందే.




# ప్రశాంత్ వర్మ తదుపరి సినిమా అధీర

ప్రశాంత్ వర్మ.. ఇప్పుడిది పేరు కాదు ఒక బ్రాండ్. తీసింది నాలుగు సినిమాలు మాత్రమే. కానీ, ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యకమైన గుర్తింపును తెచ్చుకున్నాడు ఈ దర్శకుడు. ఇటీవల ఈ దర్శకుడి నుండి వచ్చిన మూవీ హనుమాన్. సూపర్ హీరో కాన్సెప్ట్ తో హనుమంతుని బ్యాక్డ్రాప్ లో వచ్చిన ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా వసూళ్ల వర్షం కురిపిస్తోంది. విడుదలైన 13 రోజుల్లోనే ఏకంగా రూ.230 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి సరికొత్త రికార్డ్స్ క్రియేట్ చేసింది. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా ఇప్పటికే సూపర్ కలెక్షన్స్ రాబడుతూ దూసుకుపోతోంది. దీంతో ప్రశాంత్ వర్మ నుండి వస్తున్న తదుపరి సినిమాపై అంచనాలు భారీగా పెరిగిపోతున్నాయి. అంతేకాదు.. హనుమాన్ తరువాత ప్రశాంత్ ఎలాంటి సినిమా చేస్తున్నాడు? మళ్ళీ సూపర్ హీరో కాన్సెప్ట్ తోనే వస్తున్నాడా? అలా అయితే ఈసారి వస్తున్న సూపర్ హీరో ఎవరు? ఆ సినిమాలో హీరోగా ఎవరు చేస్తున్నారు? అంటూ తెగ సర్చింగ్ చేస్తున్నారు నెటిజన్స్. ఇక ప్రస్తుతం ఉన్న సమాచారం మేరకు.. ప్రశాంత్ వర్మ తరువాత సినిమాను కూడా సూపర్ హీరో కాన్సెప్ట్ తోనే తీయబోతున్నారట. ఆల్రెడీ ఈ సినిమాకు సంబందించిన అధికారిక ప్రకటన చాలా రోజుల కృతమే వచ్చింది. ఇంట్రో వీడియో కూడా రిలీజ్ అయ్యింది. ఆ సినిమానే అధీర. ఈ సినిమాతో ప్రముఖ నిర్మాత డీవీవీ దానయ్య కొడుకు కళ్యాణ్ దాసరి హీరోగా పరిచయం అవుతున్నారు. అధీర సినిమా కోసం లైట్‌ను సూపర్ హీరో పవర్ గా తీసుకోనున్నారు ప్రశాంత్ వర్మ. తనకున్న లైటింగ్ పవర్ తో ఆ సూపర్ హీరో ఎం చేశాడు అనేది అధీర కథ. ఈ సినిమాకు సంబందించిన ఇప్పటికే షూటింగ్ మెదలైందని ప్రశాంత్



చెప్పారు. ఇక అధీర కి సంబంధించిన ఇంట్రో వీడియో చేశాక..ఈ సినిమా కూడా హనుమాన్ రేంజ్ లో ఆడియన్స్ ను మెస్మరైజ్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ సినిమా 2024 ఇయర్ ఎండింగ్ లో వచ్చే అవకాశం ఉంది. మరి మాములు బ్జడెట్ తోనే హనుమాన్ లాంటి గొప్ప సినిమా తీసిన ప్రశాంత్.. ఇప్పుడు ఏ రేంజ్ సినిమా తీస్తాడో అని ఆడియన్స్ ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు.

# మరో తెలంగాణ నేపథ్య సినిమా కథ

## నానితో బలగం వేణు సినిమా

బలగం సినిమాతో అనూహ్య విజయాన్ని అందుకున్న జబర్దస్త్ వేణు ఇండస్ట్రీ మొత్తాన్ని ఒక్కసారిగా తనవైపుకు తిప్పుకున్నాడు. దాంతో జబర్దస్త్ వేణు కాస్త బలగం వేణుగా మారిపోయాడు. వేణు తన తరువాతి సినిమా కోసం నేచురల్ స్టార్ నానిని సెలెక్ట్ చేసుకున్నాడని టాక్. ఈ కాంబోని టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు సెట్ చేశారని తెలుస్తోంది. ఇప్పటికే ఈ ప్రాజెక్టు కు సంబందించిన కథ చర్చలు పూర్తవగా.. నేరేషన్ కూడా కంప్లీట్ అయినట్లు సమాచారం. వేణు తన కెరీర్ ఫస్ట్ ఫిల్మ్ తోనే సినీ ఇండస్ట్రీని తనవైపు తిప్పుకున్నాడు. ప్రేక్షకులకు తన సహజ నటనతో దగ్గరైన నానితో..ఎలాంటి కథతో వస్తున్నాడనే ఉత్కంఠ కలుగుతోంది. ఇప్పుడు ఈ న్యాచురల్ కాంబో నుంచి ఆసక్తికర లీక్ బయటికి వచ్చింది. అదేంటంటే, ఈ సినిమా తెలంగాణ పల్లెటూరిలో జరిగే ఓ పీరియాడికల్ లవ్ స్టోరీ అని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. నాని కెరీర్‌లో ఇదివరకే శ్యామ్ సింగరాయ్‌తో పీరియాడిక్ కాన్సెప్ట్ టచ్ చేశాడు. ఇప్పుడు మళ్లీ నానితో కొత్తగా తెలంగాణ లవ్ స్టోరీతో..బలగం వేణు తనదైన పాత కాలానికి..ప్రేమలు హత్తుకునే సామ్రాజ్యానికి తీసుకెళ్తున్నాడు. త్వరలో ఈ సినిమా నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఇటీవలే నాని హాయ్ నాన్న సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఫాదర్ అండ్ డాటర్ ఎమోషనల్ కాన్సెప్ట్ తో వచ్చిన ఈ సినిమా డిసెంట్ హిట్ గా నిలిచింది. ప్రస్తుతం వివేక్ ఆత్రేయ డైరెక్షన్ లో సరిపోదా శనివారం మూవీలో నటిస్తున్నాడు.

# దేవర సినిమాపై పెరుగుతున్న అంచనాలు

## జాన్వీకి తెలుగులో తొలి సినిమా

జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'దేవర' కొరటాల శివ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. 'జనతా గ్యారేజ్' బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తున్న ఈ సినిమాపై భారీగా అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి విడుదలైన పోస్టర్లు, టీజర్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటున్నాయి. ÷ూజాగా ఈ సినిమాకు సంబంధించి ఓ క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమాలో ఎన్టీఆర్ సరికొత్త గెటప్ లో కనిపించనున్నట్లు తెలుస్తోంది. గతంలో ఎప్పుడూ లేనంత రఫ్ లుక్ లో కనిపించబోతున్నారట. మాస్ లుక్ తో అందరినీ ఆశ్చర్యపరిచే అవకాశం ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. అంతేకాదు, తారక్ రోల్ కు సంబంధించి ఓ కీలక ట్విస్ట్ ఉండబోతు న్నట్లు తెలుస్తోంది. ఆ ట్విస్ట్ సినిమా మొత్తానికి హైలెట్ గా నిలవబోతున్నట్లు సమాచారం. అటు త్వరలోనే ఈ మూవీకి సంబంధించి స్పెషల్ వీడియో గ్లింప్స్ రిలీజ్ కాబోతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇటు 'దేవర' సినిమా వేసవి కానుకగా ఏప్రిల్ 5న విడుదల అవుతుందని అందరూ భావిచారు. కానీ, తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా విడుదల వాయిదా పడినట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ ఇంకా కంప్లీట్ కాలేదు. రీసెంట్ గా ఈ సినిమాలో విలన్ రోల్ పోషిస్తున్న సైఫ్ అలీ ఖాన్ గాయపడ్డారు. ఆయన పార్ట్ షూటింగ్ పెండింగ్ లోనే ఉంది. అటు ఈ సినిమాకు పాటలు, నేపథ్య సంగీతాన్ని అందించేందుకు మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవి చందర్ చాలా టైమ్ తీసుకుంటున్నారట. అటు ఏపీ అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ లోనే జరిగే అవకాశం ఉంది. మొత్తంగా పలు కారణాలతో ఈ సినిమా సమ్మర్ బరి నుంచి తప్పుకోబోతోంది. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా గురించి జాన్వీ రీసెంట్ గా కీలక విషయాలు వెల్లడించింది. 'నేను ఇప్పటి వరకు నటించిన సినిమాలు ఒక ఎత్తు, 'దేవర' సినిమా మరోఎత్తు. ఇప్పటి వరకు నేను నటించిన సినిమాలు ఓ వర్క్ షాప్ లా పనికి వచ్చాయి. ఈ సినిమాతో నాలోని నటిని పూర్తి స్థాయిలో చూడబోతున్నారు. ఈ సినిమా కోసం చాలా కష్టపడుతున్నాం. ఈ సినిమా అనుభవాలను బేస్ చేసుకుని నా సినీ కెరీర్ ను నిర్మించుకునే ప్రయత్నం చేస్తాను' అని చెప్పింది. భారతదేశంలోని తీర ప్రాంతాల కథ నేపథ్యంలో రెండు భాగాలుగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, ఆర్ రత్నవేలు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. మొదటి పార్ట్‌ను ఏప్రిల్ 5న విడుదల చేయాలనుకున్నారు. అయితే విజువల్ ఎఫెక్ట్స్ పనులు, విలన పాత్రధారి సైఫ్ అలీఖాన్ గాయపడటం తదితర కారణాలతో సినిమాని వాయిదా వేయాలనే నిర్ణయానికి చిత్రబృందం వచ్చినట్లు తెలుస్తోంది. గతంలో ఎప్పుడూ లేనంత రఫ్ లుక్‌లో తారక్ కనిపించబోతున్నారని తెలుస్తోంది. అంతేకాదు ఎన్టీఆర్ రోల్‌కు సంబంధించి ఓ కీలక ట్విస్ట్ ఉండబోతున్నటు నెట్టింట వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఆ ట్విస్ట్ సినిమా మొత్తానికి హైలెట్‌గా నిలవబోతున్నట్లు సమాచారం. త్వరలోనే ఆ లుక్‌కు సంబంధించిన గ్లింప్స్ వదలబోతున్నారట. ఈ విషయం విన్న తారక్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. సుధాకర్ మిక్కిలినేని, కొసరాజు హరికృష్ణ నిర్మిస్తున్నారు. కళ్యాణ్‌రామ్ సమర్పకులు.



# శరవేగంగా బాలయ్య సినిమా చిత్రీకరణ

నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. ఇప్పటికే వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి సినిమాలతో వరుస బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్న బాలయ్య..తన తరువాత సినిమా పవర్ ఫుల్ యాక్షన్ ఎంట్టంల్గ÷నర్ ఎన్‌బికె 109 అనే వర్కింగ్ టైటిల్ తో వస్తున్నారు. వాల్తేరు వీరయ్యతో బిగ్గెస్ట్ హిట్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఇటీవలే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలైంది. మొదటిసారి బాబీ బాలయ్య ఊరమాస్ కాంబోలో సినిమా రాబోతుండడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ మూవీలో 'యానిమల్'తో మెప్పించిన బాబీడియోల్ ఇందులో విలన్‌గా నటిస్తున్నాడు. ఇటీవలే తను ఈ మూవీ షూటింగ్‌లో జాయిన్ అయ్యాడు. బాలకృష్ణ, బాబీడియోల్ మధ్య వచ్చే యాక్షన్ సీన్స్ పోటాపోటీగా ఉండబోతున్నాయని తెలుస్తోంది. ప్రస్తుతం ఎలాంటి ప్రచారం లేకుండా సైలెంట్‌గా షూటింగ్ కానిచ్చేస్తున్న మేకర్స్..రిలీజ్ డేట్ విషయంలోనూ ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చారట. ఈ సినిమా మొదలు పె÷-టటె ముందు దసరాకి రిలీజ్ చేయాలని ఫిక్స్ అయ్యారు. కానీ ఈ సినిమా మే లేదా జూన్ నెలలో రిలీజ్ చేయాలని మేకర్స్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. కాగా ఈ సినిమా షూటింగ్

వీలైనంత త్వరగా పూర్తిచేసి జూన్ లో రిలీజ్ చేసేందుకు షూటింగ్ శరవేగంగా జరిగేలా ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రం రిలీజ్ విషయంపై..త్వరలో మేకర్స్ అధికారికంగా ప్రకటించే అవకాశం కనిపిస్తుంది.

